ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 333 | గురువారం, 31 జూలై 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# తెలంగాణలో మరో కొత్త డిస్కమ్

విద్యుత్ ప్రక్షాళనకు సంస్కరణలు అమలు చేయాలి
రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కాంట్ పరిధి ఉండాలి
అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
డిప్యూటీ సీఎం భట్టితో కలిసి విద్యుత్ శాఖపై సమీక్ష

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇంధన శాఖపై జూబ్లీ హిల్స్ నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్‌పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్‌తో పాటు పాటు కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూల్స్ కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. దీంతో ఇప్పుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని అదేశించారు. 10 శాతం వరకు వడ్డీపై తీసుకున్న రుణాలతో డిస్కమ్‌లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని అదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించిన సీఎం అన్ని ప్రభుత్వ

మిగతా 2లో..





# గొర్రెల పంపిణీలో 700 కోట్ల స్కామ్

లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి..
మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ ఇంట్లో ఈడీ సోదాలు
భారీగా నగదు, పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. కళ్యాణ్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్‌తో కలిసి అక్రమాలకు పాల్పడినట్లు తేల్చారు. రూ.700 కోట్లు స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం

మిగతా 2లో..



## ఇస్రో ప్రయోగం సక్సెస్

అంతరిక్షపరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుంది
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
నైసార్ గేమ్ ఛేంజర్ అవుతుంది
కేంద్ర మంత్రి బండి సంజయ్
శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన తెలంగాణ కీలక నేతలు

02



## అచ్చం 'కుబేర' సినిమా స్టైల్‌లోనే..

బియ్యం బస్తాలు, అల్మారాలో డబ్బు!
హైదరాబాద్‌లో ఏరులై పారుతున్న నోట్ల కట్టలు
ఫామ్‌హౌస్‌లో ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు
తెల్లవారుజామున సిట్ అధికారులు ఫామ్‌హౌస్‌పై దాడి

02

## పట్టుబడుతున్నా ఆగట్లే

జిల్లా మీదుగా తరలిపోతున్న గంజాయి
ఆస్తులు సీజ్ చేస్తున్నా వెరవని స్మగ్లర్‌లు
వేర్వేరు మార్గాలపై దృష్టి
తప్పించుకుంటున్న సూత్రదారులు

02





# ధాన్యం కొనుగోలుకు రూ.500 బోనస్

రాష్ట్రంలో కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులు
కోటి మంది మహిళలని కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదే..
మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులను పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నావడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల

మిగతా 2లో..





## నాతో డీల్ చేయండి

ప్రధానమంత్రి వస్తే ఇబ్బంది అవుతుంది
ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో చర్చ
ప్రధాని హాజరు కాకపోవడాన్ని ప్రశ్నించిన ఖర్గే
సభ నుంచి వాకౌట్ చేసిన విపక్షాలు

02

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

'ఆపరేషన్ సిందూర్'పై రాజ్యసభలో చర్చ సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనతో డీల్ చేయాలని, ప్రధానమంత్రి వస్తే ఇంకా ఇబ్బందిపడతారంటూ విపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనకపోవడాన్ని విపక్షాలు

మిగతా 2లో..


# నిరుపయోగంగా అద్దె గదులు!

ఏడాది ముందే చేతులెత్తేసిన టెండరుదారుడు
అసౌకర్యాలతో గదులు
పట్టించుకోని ఆలయ అధికారులు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్ర దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివస్తుంటారు. వీరికోసం పాతఆచారాల పునరుద్ధరణ పేరుతో సదుపాయాలు కూడా ఒక్కొక్కటిగా కొండపైన సమకూరుతున్నాయి. కొండకింద పాతబస్టాండ్ ఎదురుగా భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు వైటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన అద్దె గదుల విషయంలో మాత్రం దేవస్థానం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. టెండరుదారుడు వేలం పాట అధికంగా నిర్వహించడంతో అద్దె చెల్లించలేక

మిగతా 2లో..






## కుక్క కావాలా..

స్ట్రీట్ డాగ్స్ ఇక పెట్ డాగ్స్
పార్కుల్లో కుక్క పిల్లల దత్తత కార్యక్రమాలు
త్వరలో జీహెచ్ఎంసీ కార్యాచరణ
వీధికుక్కల సమస్య పరిష్కారమే లక్ష్యం

02



## యూరియా కోసం రైతుల తిప్పలు

బీజేపీ నేతలకు వ్యవసాయంపై కనీస అవగాహన లేదు
రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం
రైతుల విషయంలో రాజకీయాలకు తావివ్వకూడదు
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

02



# గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల స్కామ్

**మొదటిపేజీ తరువాయి**

విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది.

# తెలంగాణలో మరో కొత్త డిస్కమ్

**మొదటిపేజీ తరువాయి**

కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని అధికారులకు సూచించిన సీఎం యుద్ధప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, టీజీ జెన్‌కో సీఎండీ హరీశ్, టీజీ ఎస్పీడీఎల్ సీఎండా ముషారఫ్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రూ.500 బోనస్

**మొదటిపేజీ తరువాయి**

కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీశ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# నాతో డీల్ చేయండి

**మొదటిపేజీ తరువవాయి**

ప్రశ్నించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీ హాజరుకాకపోవడాన్ని ప్రశ్నించారు. అమిత్ షా ప్రసంగిస్తుండగా విపక్షాలు వాకౌట్ చేశాయి. అమిత్ షా మాట్లాడేందుకు నిలబడగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. సభలో ప్రధానమంత్రి మాట్లాడాలని డిమాండ్ చేశాయి. పీఎం.. పీఎం అంటూ నినాదాలు చేశాయి. అమిత్ షా స్పందిస్తూ, నరేంద్ర మోదీ కార్యాలయంలోనే ఉన్నారని, ఈ వ్యవహారంపై అన్ని విషయాలను తనతో చెప్పారని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రధాని సభకు రాకపోతే సభను అవమానించడమేనని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ప్రాంగణంలోనే ఉండి సభకు రాకపోవడం సరికాదని ఆయన అన్నారు. అమిత్ షా స్పందిస్తూ, ప్రధానమంత్రి గురించి అడిగే వారి బాధను తాను అర్థం చేసుకోగలనని, కానీ ఆయన కార్యాలయంలోనే ఉన్నారని పేర్కొన్నారు. అన్ని విషయాలపై తాను మాట్లాడి, పూర్తి స్పష్టత ఇస్తున్నప్పుడు ప్రధానమంత్రి నుంచి వినాలని అనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి వస్తే మీకు ఇంకా ఇబ్బంది అవుతుందని సున్నితంగా హెచ్చరించారు.

# నిరుపయోగంగా అద్దె గదులు!

**మొదటిపేజీ తరువాయ**

చేతులెత్తేశారు. దేవస్థానం అద్దె గదుల నిర్వహణ పట్టించుకోక నిరుపయోగంగా మారి భక్తులకు గదుల కొరత ఎదురవుతోంది. కొండకింద కుల సత్ర భవనాల అద్దె గదుల వ్యాపారానికి దేవస్థానం అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

**రహదారి వెంట అద్దె గదులు**

బస్టాండ్ ఎదురుగా హైదరాబాద్ ప్రధానరహదారిపై నిర్మించిన ఆండాళ్ నిలయం భవనాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. గోడలకు మర్రి, రావి చెట్లు మొలుస్తున్నాయి. 24 అద్దె గదులు, కింది భాగంలో 56 దుకాణ సముదాయాలు, 4 హాళ్లు ఉన్నాయి. భక్తులు అందుబాటులో ఉండేలా మూడేళ్ల (2023 మార్చి 20 నుంచి 2026 మార్చి 19 వరకు) కాలపరిమితితో టెండరు నిర్వహించారు. కాలక్రమేణా అద్దె అధికమై నష్టాలు వస్తున్నాయంటూ టెండరుదారుడు ఈ ఏడాది మార్చి నెలలో ఏడాది ముందుగానే టెండరుదారుడు దేవస్థానానికి అప్పగించాడు. నాటి నుంచి నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనార్థం తరలివచ్చే భక్తులకు గదుల వసతి లేకుండాపోయింది.

**జీఎస్టీతో రూ.42లక్షల వేలం**

అద్దె గదులు సుమారు రూ.36లక్షల వేలం పాటలో టెండర్‌దారుడు దక్కించుకోగా రూ.6 లక్షల జీఎస్టీతో కలిపి రూ.42లక్షలు చెల్లించాల్సి వచ్చింది. సుమారు రెండేళ్ల పాటు టెండరుదారుడు గదులు నిర్వహణ బాధ్యత వహించి 2025 మార్చిలో దేవస్థానానికి అప్పగించారు. ఐదు నెలలు కావస్తున్నా గదుల తాళం తీసేందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. పాతగుట్ట దేవస్థానం పరిధిలో కూడా 10 అద్దె గదులు నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని అధికారుల దృష్టికి తీసుకుపోగా కొత్తగా ఫంక్షనహాల్ నిర్మించేందుకు యోచిస్తున్నామని సమాధానమిచ్చారు. సిబ్బంది కొరత అంటూ దాటవేస్తూ భక్తుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. పట్టణంలో పలు కులసంఘాల భవనాలు వెలిశాయి. పట్టణంలో అనువుగా దేవస్థానానికి చెందిన ఆండాళ్ నిలయం అద్దె గదులు అందుబాటులో ఉన్నప్పటికీ అలంకారప్రాయంగా మారాయి.

**గదుల్లో సౌకర్యాల లేమి**

రెండు భవనాల్లో కలిపి భక్తులకు అద్దెకు ఇచ్చేందుకు 24 గదులు ఉన్నాయి. ఏ ఒక్క గదిలో సౌకర్యాలు సరిగా లేవు. ఒక్కో గదిలో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తలుపులు, నల్లాలు, స్విచ బోర్డులు పూర్తిగా ధ్వంసమై ఒక్కో తీరుగా గదుల పరిస్థితి ఉంది. కాంప్లెక్స్ వెనకాల గోడలకు మొక్కలు మొలిచాయి. వీటి స్థానంలో అవసరం ఉన్నచోట మరమ్మతులు చేసి గదులు అందుబాటులోకి తెస్తే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తాం**

ఈ ఏడాది మార్చి నెల నుంచి రెండు పర్యాయాలు టెండర్లు ఆహ్వానించినా ఎవరూ ముందుకు రాలేదు. ప్రస్తుతం దేస్థానం ఆధ్వర్యంలోనే అద్దె గదుల నిర్వహణ చేసేందుకు బాధ్యత తీసుకుంటాం. క్షేత్ర దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మరమ్మతులు చేయించి అద్దె గదులు అందుబాటులోకి తెస్తాం. పాతగుట్ట వద్ద అద్దె గదులు శిథిలావస్థలో ఉన్నాయి. వాటి స్థానంలో ఫంక్షన హాల్ నిర్మించాలని యోచిస్తున్నాం.

**దోర్బల భాస్కరశర్మ, ఏఈవో, యాదగిరిగుట్ట దేవస్థానం**

# పట్టుబడుతున్నా ఆగట్లే

- **జిల్లా మీదుగా తరలిపోతున్న గంజాయి**
- **ఆస్తులు సీజ్ చేస్తున్నా వెరవని స్మగ్లర్‌లు**
- **వేర్వేరు మార్గాలపై దృష్టి**
- **తప్పించుకుంటున్న సూత్రదారులు**

**ఏపీ బ్యూరో, ప్రజాస్వరం :**

జిల్లా మీదుగా గంజాయి రవాణా ఆగడం లేదు. ఎక్కడికక్కడే పోలీసులు చాకచక్యంగా పట్టుకుంటున్నా స్మగ్లర్లు తగ్గడం లేదు. ఆస్తులను ప్రభుత్వ పరం చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నా భయం లేకుండా తమ పంథా కొనసాగిస్తున్నారు. సూత్రదారులు దొరక్కపోవడమే ఈ పరిస్థితికి కారణంగా కనిపిస్తోంది. అమాయకులు, యువకులు స్మగ్లర్ల గాలానికి చిక్కి డబ్బుల కోసం ఆశపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఓ స్మగ్లర్ ఆస్తులను జిల్లా పోలీసులు ప్రభుత్వ పరం చేశారు. అవసరమైతే పీడీ యాక్టు ప్రయోగించడానికి వెనకాడడం లేదు. గంజాయి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపేస్తామని కూడా హెచ్చరిస్తున్నారు. ఇంతగా పోలీస్‌లు చర్యలు తీసుకుంటున్నప్పటికీ గంజాయి రవాణా ఆగడం లేదు. ఈ పరిస్థితి చూస్తుంటే పోలీస్‌ల కళ్లుగప్పి దొడ్డిదారుల్లో ఇంకెంత గంజాయి తరలిపోతుందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం గంజాయి రవాణాను పట్టించుకోలేదు. దీంతో జిల్లా మీదుగా విచ్చలవిడిగా వివిధ రాష్ట్రాలకు తరలించారు. స్థానిక యువత గంజాయి సేవించేందుకు అలవాటు పడ్డారు. చాలా గ్రామాల్లో గంజాయికి బానిసలైన వారున్నారు. యువకులు పట్టుబడినప్పుడు స్థానిక పెద్దలు,



రాజకీయ నాయకులు రంగంలోకి దిగి బ్రతిమలాడుతున్నారు. జైలు జీవితం గడిపితే భవిష్యత్ నాశనమవుతుందని కోరడంతో పోలీస్‌లు హెచ్చరించి మొదటి తప్పుగా క్షమించి వదిలేస్తుండంతో పెద్దగా కేసులు నమోదు కావడం లేదు. పోలీస్‌లు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే చాలా వరకు జైలులో వీరే ఉంటారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కువగా విశాఖఅరకు రోడ్డునే గంజాయి రవాణాకు ఎంచుకొనేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయి రవాణాను అడ్డుకుంటోంది. పోలీసులు కూడా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఎస్.కోట మండలంలో బొడ్డవర చెక్ పోస్టు వద్ద భద్రత పెంచారు. అరకు నుంచి విశాఖకు వెళ్లే ప్రతి వాహనంపై ప్రత్యేక నిఘా పెట్టారు. బొడ్డవర చెక్ పోస్టు సమీపం నుంచి ఉన్న అడ్డదారులను కట్టడి చేశారు. దీంతో గంజాయి రవాణాదారులు రూట్ మార్చేశారు. జిల్లా కేంద్రానికి సమీపంగా ఉన్న హైవేపై దృష్టి పెట్టారు. ఇటీవల దొరికన గంజాయి కేసులను బట్టి ఈ విషయం స్పష్టంగా తెలుస్తోంది. అరకు పర్యాటక ప్రాంతానికి ఆనుకుని ఒడిశా ఉంది. ఈరెండింటి సరిహద్దులో గంజాయిని పండిస్తున్నారు. గిరిజన రైతులకు పెట్టుబడి అందిస్తున్నారు. ఆపై అరకు మీదుగా వివిధ దారుల్లో తీసుకుపోతున్నారు. ఇతర రాష్ట్రాలకు చేరుకొనేందుకు విశాఖ రైల్వే స్టేషన్‌ను వాడుకుంటున్నారు. ఈ స్టేషన్‌కు చేరుకొనేందుకు విశాఖఅరకు రోడ్డు అనువుగా లేనప్పుడు జిల్లా కేంద్రం నుంచి హైవే మీదుగా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా పోలీస్‌లు చాలా వరకు పట్టుకుంటున్నప్పటికీ ఈ దందా ఆగడం లేదు.

రైలులో ముగ్గురు వ్యక్తులు గంజాయి తీసుకువస్తున్నారని పోలీస్‌లకు సమాచారం అందడంతో విజయనగరం రైల్వేస్టేషన్ వద్ద మాటు వేశారు. రైలు దిగి ట్రాలీ సూట్ కేసులను నడుపుకుంటూ వస్తున్న వారిని అనుసరించి సమీపంలోని లాడ్జి వద్ద అడ్డుకుని తనిఖీ చేశారు. సూట్ కేసులను తెరిచి చూడగా 30 కిలోల గంజాయి ఉంది. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆ ముగ్గురు గంజాయిని జిల్లా మీదుగా హైదరాబాద్‌కు తరలించనున్నట్లు పోలీస్ విచారణలో తేలింది.

ఒడిశా నుంచి మూడు కార్లలో గంజాయి తరలిస్తున్నట్లు భోగాపురం పోలీస్‌లకు సమాచారం వచ్చింది. రాజాపులోవ కూడలి వద్ద ఆపి తనిఖీ చేశారు. 120 కిలోల గంజాయి బయటపడింది. 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో కార్లలో విశాఖ వెళ్లాక అక్కడ నుంచి రైలులో ఢిల్లీకి చేర్చాలనుకున్నట్లు విచారణలో తేలింది. ఒడిశా నుంచి గంజాయిని జిల్లా మీదుగా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు చింతలవలస ఐదో బెటాలియన్ గేట్ సమీపంలో ఇటీవల డెంకాడ పోలీస్‌లు వాహన తనిఖీ పేరుతో నిఘా పెట్టారు. అటుగా వచ్చిన ఓ కారులో గంజాయి ఉన్నట్లు ముందే తెలియడంతో క్షణ్ణంగా పరిశీలించారు. 37.550 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని విశాఖ తరలిస్తున్నట్లు పట్టుబడిన నిందితులు విచారణలో తెలిపారు. శృంగవరపుకోట మండలం బొడ్డవర చెక్ పోస్టు వద్ద మంగళవారం పోలీస్‌లు చేపట్టిన వాహన తనిఖీల్లో ఓ వ్యాన్‌లో గంజాయి పట్టుబడింది. 120 కేజీల నుంచి 150 కేజీల వరకు ఉంటుందని అంచనా. తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్‌లు విచారిస్తున్నారు. తూకం వేస్తే తప్ప ఖచ్చితమైన లెక్క చెప్పడం కష్టం.

# కుక్క కావాలా

- **స్ట్రీట్ డాగ్స్ ఇక పెట్ డాగ్స్**
- **పార్కుల్లో కుక్క పిల్లల దత్తత కార్యక్రమాలు**
- **త్వరలో జీహెచ్ఎంసీ కార్యాచరణ**
- **వీధికుక్కల సమస్య పరిష్కారమే లక్ష్యం**

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

వీధి కుక్కల సమస్య పరిష్కారానికి బల్దియా చర్యలు చేపట్టనుంది. ఎంపిక చేసిన పెద్ద పార్కుల్లో వీధికుక్క పిల్లల ప్రదర్శన.. దత్తత కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. గతంలో 'మా ఇంటి నేస్తం' పేరిట నిర్వహించిన కార్యక్రమానికి మెరుగులు దిద్ది, కొత్త విధానంలో చేపట్టేందుకు రెడీ అవుతోంది. డా.బి.జనార్దన్‌రెడ్డి కమిషనర్‌గా ఉన్న సమయంలో 'మా ఇంటి నేస్తం' కింద కుక్క పిల్లలను పెంచుకోవాలని ముందుకొచ్చే వారికి వాటిని అందజేసేవారు. సదరు కార్యక్రమానికి మెరుగులు దిద్ది, వాటిని స్ట్రీట్ డాగ్స్‌లా చూడకుండా అందమైన పెట్‌డాగ్స్‌గా పెంచుకునేందుకు కుక్క పిల్లలకు వైద్య పరీక్షలు, టీకాలు తదితరాలు పూర్తయ్యాక పెంపకంపై తగిన అవగాహన వంటివి సైతం కల్పించి దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చే వారికి అందజేయనున్నారు. ఎంపిక చేసిన పార్కుల్లో కెన్నెల్స్‌లో కుక్కపిల్లలను ఉంచి ప్రదర్శన ఏర్పాటు చేసి, అధికారులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి, నిబంధనలకనుగుణంగా నడచుకునేలా అవగాహన కల్పించి దత్తత తీసుకునేందుకు ఆసక్తి చూపే వారికి కుక్కపిల్లలను అందజేయనున్నారు.

**కుక్కకాట్లు తగ్గేందుకు..**

హైదరాబాద్ నుంచి ఢిల్లీ దాకా దేశంలోని పలు నగరాల్లో వీధి కుక్కల సమస్యలున్నాయి. వాటి బారిన పడి ఎందరో.. ముఖ్యంగా చిన్నపిల్లలు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. కోర్టులు సైతం ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ ఆయా మున్సిపల్ కార్పొరేషన్లను ప్రశ్నిస్తున్నాయి. ఎంతగా శస్త్రచికిత్సలు చేసినప్పటికీ, కుక్కల సంతతిని అరికట్టడం సాధ్యం కావడం లేదు. ఈ నేపథ్యంలో వీధికుక్కలుగా ఉంటే జనాన్ని కరుస్తుండటంతో వాటిని పెంపుడు జంతువులుగా మారిస్తే సమస్య తగ్గుతుందనే తలంపుతో జీహెచ్ఎంసీ ఈ కార్యక్రమానికి సిద్ధమైంది.

**పార్కుల్లో ప్రదర్శనలు**

ఇందులో భాగంగా తొలుత బంజారాహిల్స్‌లోని జలగం వెంగళరావు పార్కులో, తర్వాత కేబీఆర్ పార్కులో కెన్నెల్స్‌లో ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తద్వారా డాగ్ లవర్స్ కుటుంబాలతో సహ వచ్చి ప్రదర్శనలోని కుక్కపిల్లల్లో నచ్చిన దానిని ఎంచుకునేందుకు వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రదర్శనకు అవసరమైన కెన్నెల్స్ ప్రైవేట్ ఏజెన్సీ సహకారంతో సమకూర్చుకోనున్నారు. జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం సిబ్బందితో పాటు స్వచ్ఛంద సేవల సిబ్బంది దత్తత ఇచ్చేందుకు కుక్కపిల్లలకు తగిన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యకరంగా ఉన్నవాటినే ప్రదర్శనలో ఉంచుతారు. తల్లిపాలు మరచిన, నులి పురుగులు వంటివి లేకుండా తగిన మందులతోపాటు అవసరమైన టీకాలు వేసిన రెండునెలల వయసు దాటిన కుక్కపిల్లలను ప్రదర్శనల్లో ఉంచుతారు. ప్రదర్శన సమయంలో కుక్కపిల్లల్ని దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చేవారికి అక్కడే దరఖాస్తులు అందజేస్తారు. ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ప్రజల సందేహాలకు సమాధానాలిస్తారు. ప్రజలు కుక్కకాట్ల బారిన పడకుండా ఉండేందుకు వీధికుక్కల సంఖ్యను తగ్గించే చర్యల్లో భాగంగా, ఎక్కువమంది ప్రజలు కుక్కల్ని దత్తత తీసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

**ఆరోగ్యంపై వాకబు..**

దత్తత తీసుకునేవారికి కుక్కల పెంపకంపై తగిన అవగాహనతో పాటు జంతు సంరక్షణకు సంబంధించిన అంశాల వంటివి వివరించనున్నారు. దత్తత ఇచ్చిన కుక్కలకు అవసరమైన వైద్య పరీక్షలకు జీహెచ్ఎంసీ సహకరించనుంది. నిర్ణీత వ్యవధిలో దత్తత తీసుకున్న ఇళ్లకు వెళ్లడం లేదా ఫోన్ ద్వారా సంప్రదించి దత్తత కుక్కల ఆరోగ్యాన్ని వాకబు చేయనున్నట్లు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. ప్రజారోగ్యం, జంతు సంరక్షణల దృష్ట్యా యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా దత్తత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు

- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, బీజేపీకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

# అచ్చం 'కుబేర' సినిమా స్టైల్‌లోనే

- **బియ్యం బస్తాలు, అల్మారాలో డబ్బు!**
- **హైదరాబాద్‌లో ఏరులై పారుతున్న నోట్ల కట్టలు**
- **ఫామ్‌హౌస్‌లో ఏకంగా11 కోట్ల రూపాయల నగదు**
- **తెల్లవారుజామున సిట్ అధికారులు ఫామ్‌హౌస్‌పై దాడి**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగితే.. హైదరాబాదులో నోట్ల కట్టలు ఏరులై పారుతున్నాయి. అచ్చం 'కుబేర' సినిమా తరహాలో ఫామ్‌హౌస్‌లో ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరకడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తుంది. కుబేర సినిమా స్టైల్‌లోనే బియ్యం బస్తాలు, అల్మారాలో డబ్బులు దాచి పెట్టారు. ఏకంగా 11 కోట్ల రూపాయలను సర్దేసి పెట్టారు. ఎవరో వస్తారు.. కీ చెప్తారు.. డబ్బులు పెడతారు.. తీసుకొని వెళ్తారు. ఇది ఫామ్‌హౌస్‌లో జరిగిన తతంగం. హైదరాబాదులోని వర్ధమాన్ కాలేజీ కి సంబంధించిన ఫామ్‌హౌస్‌లో ఈ డబ్బు దొరికింది. తెల్లవారుజామున సిట్ అధికారులు ఫామ్‌హౌస్‌పై దాడి చేసి నగదు మొత్తాన్ని తీసుకొని పోయారు. 11 కోట్ల రూపాయల నగదు వ్యవహారం సంబంధించి సిట్ అధికారులు ఈడీకి సమాచారం ఇచ్చారు. ఈడీ కూడా పూర్తిస్థాయిలో వివరాలు కావాలని సిట్‌ను కోరింది. ఏపీ లిక్కర్ స్కాం సంబంధించిన డబ్బుగా అధికారులు గుర్తించారు. అయితే ముందస్తుగా రాజ్ కసిరెడ్డి నగదుగా సిట్ అధికారులు అనుమానించారు. చివరకు ఆ డబ్బు రాజు కసిరెడ్డిది కాదని తేల్చివేశారు. వర్ధమాన్ కాలేజీల సంబంధించి విజయేందర్ రెడ్డికి సంబంధించిన తల్లి సులోచన ఫామ్‌హౌస్‌లో



ఈ డబ్బులు లభ్యమైనది. ఈ డబ్బు మొత్తం కూడా వాళ్ళదేనని, తనది కాదని కేసిరెడ్డి కోర్టులో ఆపిడిఫిట్ దాఖలు చేశారు. విజయేందర్ రెడ్డికి ఆసుపత్రులతో పాటు కాలేజీలు సహా పలు వ్యాపారాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలోని డబ్బు మొత్తం వాళ్ళదే అని చెప్పారు. లిక్కర్ స్కామ్ కేసులో ప్రతిరోజూ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకూ స్పెషల్ ఇన్విస్టిగేషన్ అధికారులు దాదాపు అరవై కోట్ల రూపాయలను సీజ్ చేశారు. మొత్తం మద్యం స్కామ్ విలువ 3,800 రూపాయలుగా ఉంది. హైదరాబాద్లో దొరికిన నోట్ల కట్టలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి. ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో తవ్వేకొద్దీ అనేక విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటి వరకూ ఈ కేసులో 17 మంది నిందితులను అరెస్ట్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభకోణం జరిగిందని భావించి కూటమి ప్రభుత్వం రాగానే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీంను ఏర్పాటు చేసింది. గత ఏడాది నుంచి ఈ స్కామ్ కు సంబంధించిన విచారణ జరుగుతుంది. ఈ కేసులో కీలకనిందితుడైన రాజ్ కేసిరెడ్డి అరెస్ట్ తర్వాత అనేక మంది అరెస్టయ్యారు. నిందితులందరూ దుబాయ్ లోని ఒక గెస్ట్ హౌస్ లో తలదాచుకున్నారని సిట్ విచారణలో వెల్లడయింది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన పేషీలో ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలతో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, రాజ్ కేసిరెడ్డితో పాటు అనేక మందిని అరెస్ట్ చేశారు. వీరందరినీ పలు దఫాలుగా సిట్ అధికారులు విచారించారు. విచారణలో పేర్కొన్న అంశాల మేరకు సిట్ అధికారులు తాజాగా హైదరాబాద్ లో అనేక చోట్ల సోదాలు నిర్వహించారు. భారతి సిమెంట్స్ లో కూడా తనిఖీలు నిర్వహించారు. గోవిందప్ప నిందితుడిగా ఉండటంతో భారతి సిమెంట్స్ లో సోదాలు జరిగాయి. తాజాగా 11 కోట్లను శంషాబాద్ మండలం కాచారంలోని ఫామ్‌హౌస్‌లో డబ్బును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో 40వ నిందితుడిగా ఉన్న వరుణ్ ఇచ్చిన సమాచారంతో ఫామ్‌హౌస్‌పై దాడి చేసి పన్నెండు పెట్టెల్లో దాచిన పదకొండు రూపాయలను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి ఆదేశాలతో డబ్బు దాచినట్టు వరుణ్, చాణక్యలు అంగీకరించారు. 2024 జూన్‌లో డబ్బు దాచినట్టు గుర్తించిన సిట్ అధికారులు మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. ఈ సొమ్మును సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ బాల్‌రెడ్డి పేర్లపై ఫామ్‌హౌస్ ఉన్నట్టు గుర్తించారు. ఇప్పటికీ ఈడీ రంగంలోకి దిగడంతో ఈ కేసులో మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.

# ఇస్రో ప్రయోగం సక్సెస్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జీఎస్ఎ వీఎఫ్16 ప్రయోగం విజయవంతం కావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఇస్రో శాస్త్రవేత్తలకు రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నాసా సహకారంతో చేపట్టిన ఈ మిషన్ విజయం అంతరిక్ష పరిశోధన చరిత్రలో మహత్తరమైన ఘట్టమని ముఖ్యమంత్రి అన్నారు. ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ నాసాఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ (నైసార్) ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీఎఫ్16 ప్రయోగం చారిత్రాత్మక పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నైసార్ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ అంతర్జాతీయ సహకారంలో ముందడుగు అని, ఇందులో భారత శాస్త్రవేత్తల పనితీరు గర్వకారణమని కొనియాడారు. జీఎస్ఎల్‌వీఎఫ్16 ప్రయోగం విజయవంతం కావడంపై బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో, నాసా శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. అధిక రిజల్యూషన్‌తో భూఉపరితలం మీద, మంచుతో కప్పబడిన ఉపరితలాలను, సముద్రాలను చిత్రీకరిస్తుందని వెల్లడించారు. భూమిపై మారుతున్న వాతావరణ పరిస్థితులు, సహజ విపత్తులను, అడవులను పర్యవేక్షించేందుకు ఈ ఉపగ్రహం సహాయపడుతుందని తెలిపారు. నైసార్ భూశాస్త్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందని పేర్కొన్నారు.





## తెరుచుకున్న సాగర్ గేట్లు

# పర్యాటకుల సందడి

సాగర్ వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది.18 ఏళ్ల తర్వాత జూలై మాసంలో 26 రేడియల్ క్రస్ట్‌గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ఇదే మొదటిసారి. సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తిన విషయాన్ని ఆయా మాధ్య మాల ద్వారా తెలుసుకున్న పర్యాటకులు బుధవారం సాగర్‌కు భారీగా తరలివచ్చారు.

**- నాగార్జునసాగర్, ప్రజాస్వరం**

















## విజయ డైరీ డిడి కార్యాలయం

# తరలిపోలేదు

### మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్

**మెదక్, (ప్రజా స్వరం) :**

విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోయిందని బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ తెలిపారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ నేతలు కుట్ర చేస్తున్నారని, వారి కుట్రలను పటా పంచలు చేసే రోజులు ముందున్నాయన్నారు. 55 కోట్ల తో త్వరలో మెదక్ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్ని కార్యాలయాలు సిద్ధిపేట కు సంగారెడ్డి కి తరలిపోయాయో బిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్ నుంచి తరలిపోయిన కార్యాలయాలను మెదక్ కు తీసుకు వచ్చేలా ఎమ్మెల్యే రోహిత్ రావ్ కృషి చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అబద్ధాలు మానుకొని మెదక్ అభివృద్ధి పై సలహాలు ఇస్తే గౌరవిస్తామని, ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందెందుకు బిఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యం గౌడ్, లింగం, లక్ష్మి నారాయణ, కొర్వి రాములు, వసంత్ కుమార్, అవారి శేఖర్, సమీ, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, హంజద్, భాని, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

# పరిశీలించిన కమిషనర్





**మేడ్చల్, (ప్రజాస్వరం) :**

మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జరుగుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులకు నిర్మాణ సంబంధించిన తగు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారురాలు యాంజాల మంజులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తి అవడంతో 1 లక్ష రూపాయలు ఆమె బ్యాంక్ అకౌంట్ లో వేశారు. తదనంతరం 23వ వార్డు పరిధిలో మొహమ్మద్ రేష్మా సుల్తానాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సొంతిళ్ళు ఉండాలన్న లక్ష్యంతో ప్రతి పేదోడి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని,త్వరగా ఇళ్ళు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తామని తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఉండేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఇప్పటికే చౌకధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు కరెంటు ఉచితంగా,500 కే గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,రైతు భరోసా,62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్‌గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సింగిరెడ్డి భాగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల గంజాయి నిఘా పెట్టాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, (ప్రజా స్వరం) :**

మన జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు. మనోహరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు, యువత కంపెనీలలో పని చేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు. చెక్ పోస్టు ఏర్పాటు చేసి రవాణా ను అడ్డుకొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్ పంట సాగు చేయలేని సాగుకు యోగ్యం లేని ప్రదేశాల్లో ఎక్కువగా గంజాయి పండించే అవకాశం ఉందని అటువంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికల సమర్పించాలన్నారు మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో గతంలో గంజాయి పండించే సరఫరా చేసిన వాటిపై నిఘ పెంచాలన్నారు. సీజ్ చేసిన డ్రగ్స్ ప్రాధాన్యత క్రమంలో డిస్పోస్ చేయాలన్నారు. చికెన్ సెంటర్స్, పాఠశాలలు, హాస్టల్ బిల్డింగ్స్ లలో సెలవు దినాల్లో యువత డ్రగ్స్ వాడే అవకాశం ఉన్నందున వాటిపై నిఘా పెంచాలన్నారు. తండాలు రిమోట్ ఏరియాలలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. జిల్లాలో అన్ని మద్యం షాపులలో 18 సంవత్సరాలు నిండని వారికి మద్యం అమ్మరాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయి అభివృద్ధి కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ నిషేధిత డ్రగ్స్ ను అమ్మకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న వైన్ షాపులు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్ వాడినా కలిగి ఉన్న కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పోలీస్ యంత్రాంగం నిరంతర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పురుగుల పాలిట బ్రహ్మాస్త్రం దీపపు ఎర

### ఇన్చార్జి వ్యవసాయ సహాయ రాజనారాయణ



**రామయంపేట, (ప్రజా సర్వం) :**

ముఖ్యంగా వరి, మొక్కజొన్న, ప్రత్తి పప్పు జాతి వంటి పంటలలో కాండంతోల్చు పురుగుల ఉధృతి వల్ల పంటల దిగుబడిలో 20 నుండి 30% దిగుబడి తగ్గే అవకాశం ఉంది వీటి నివారణ కోసం రైతులు ఎక్కువసార్లు పురుగు మందుల పిచికారి చేయించాల్సి ఉంటుంది మోతాదుకు మించి పురుగు మందులు వాడడం వల్ల పురుగులకు రోగనిరోధక శక్తి పెరిగి శక్తివంతమైన పురుగుమందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అదేవిధంగా రైతులకు పెట్టుబడి ఖర్చులు మరియు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో కాండం తోలుచు పురుగుల తర్వాత దశ అయిన తల్లి పురుగులను సమర్థవంతంగా అరికట్టడానికి మనకు మార్కెట్లో ఎలాంటి పురుగులు మందులు గాని సస్యరక్షణ చర్యలు లేవు వీటి నివారణకు కేవలం దీపపు కాంతి ఎరాలను సాయంత్రం వేళ్లలో పొలంలో అమర్చడం ద్వారా తల్లి పురుగులను ఆకర్షించి చంపివేయడం మాత్రమే ఏకైక మార్గం ఒక్కొక్క తల్లి పురుగు పంటదశలో సుమారుగా 300 నుండి 400 గుడ్లను పెట్టే అవకాశం ఉంది ఈ గుడ్ల నుండి మొదటి దశ కాండం తోలుచు పురుగులు వచ్చి ఆకులను తిని వేయడం వల్ల మొక్కల పెరుగుదల తీవ్ర దుష్ప్రభావం తోపాటుగా కొన్ని సందర్భాల్లో పంట మొత్తం పాడయ్యే అవకాశం ఉంది ఈ తల్లి పురుగులు పంటలపై ప్రత్యక్షంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరోక్షంగా ఎక్కువ సంఖ్యలో గుడ్లను పెట్టి వాటి ద్వారా పంటలకు ఆర్థికంగా నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో వాటిని అరికట్టడానికి ఏకైక మార్గం దీపపు కాంతి ఎర, మార్కెట్లో దొరికేటు వంటి లైట్ ట్రాప్ ధర సుమారుగా మూడు నుంచి నాలుగు వేల రూపాయల్లో లభ్యమవుతుంది చిన్న సన్నకారు రైతుల సౌలభ్యం కోసం అతి తక్కువ ఖర్చుతో తయారు చేయబడినటువంటి దీపపు కాంతి ఎర వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది ఈరోజు రామయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో లక్ష్మి అనే మహిళ రైతు క్షేత్రాన్ని పర్యటించి వరి మరియు మునగ పంటలను పరిశీలించి కాండం తొలిచే పురుగుల తల్లి పురుగుల నియంత్రణ కోసం అతి తక్కువ ఖర్చుతో తయారుచేయబడి పొలంలో ఏర్పాటు చేసిన దీపపు ఏరను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ ఈ లైట్ ట్రాప్ వాడకం ద్వారా అధిక సంఖ్యలో తల్లిపురుగులను విద్యుత్ కాంతికి ఆకర్షించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అతి సులభంగా అతి సమర్థవంతంగా వివిధ పంటలలో సోకేటువంటి కాండం తోలుచు పురుగుల తల్లి పురుగులను ఆకర్షించి చంపి వేయవచ్చు అని తద్వారా తరువాత దశలో వీటి నియంత్రణ అతి సమర్థవంతంగా చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటి తయారీకి కేవలం 300 నుండి 400 రూపాయల ఖర్చు మాత్రమే అవుతుందని ఇది పంట ప్రాథమిక దశ నుండి పంట కోత అయ్యేవరకు ఏర్పాటు చేసుకున్నట్లు అయితే చీడపీడలను అతి సమర్థవంతంగా అరికట్టే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారి సందీప్ తో పాటుగా మహిళా రైతు పాల్గొన్నారు.

# లక్షల్లో అడ్వాన్స్ తీసుకొని కాంట్రాక్టర్ పరారీ

### ఆందోళనలో ఇందిరమ్మ లబ్ధిదారులు

**చిన్న శంకరంపేట, (ప్రజా సర్వం) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం తీసుకొచ్చింది,మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి తాండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేశారు, 25 మంది ఇల్లు లేని పేదలను గుర్తించి 25 ఇండ్లు మంజూరు చేశారు దీంతో 15 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు, ప్రభుత్వం ఐదు లక్షలు అందిస్తుండడంతో మరో లక్ష 50 వేల రూపాయలు అదనంగా ఇస్తే ఇల్లు నిర్మించి ఇస్తానని ఝార్ఖండ్ కు చెందిన మమ్మద్ అబ్దుల్ యూనస్ లబ్ధిదారులకు సూచించడంతో వారు అతనిని నమ్మి అతనికి పని అప్పగించా,రు ఇల్లనిర్మానం ప్రారంభించి బెస్మిట్ లెవెల్, లెంటల్ లెవెల్ వరకు పూర్తి చేశారు, అతనికి ప్రభుత్వం నుండి రావాల్సిన రెండు లక్షల రూపాయలు అతనే తీసుకోవడం జరిగింది, దానికి తోడు సుమారు మరో రెండు లక్షల రూపాయల వరకు ఒక్కొక్క లబ్ధిదారులు అతనికి అందజేశారు, డబ్బులు రాకపోవడంతో మధ్యలోనే పనిని నిలిపివేసి డబ్బులు వచ్చాక ప్రారంభిస్తామని చెప్పి డబ్బులు రాగానే మనిషి కనిపించకుండా పోయాడని ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు వాపోయారు, మిర్జాపల్లి తండాకు చెందిన కవిత, చాంది, కవిత, స్వరూప, రజిత, రాజి, మారోని, పరేగాన్, కమల, బూలి, రేణుక, విట్టల్, లబ్ధిదారులు ఒక్కొక్కరు ప్రభుత్వం నుండి వచ్చిన రెండు లక్షలతో పాటు అదనంగా మరో రెండు లక్షల వరకు కాంట్రాక్టర్కు అందజేసినట్లు వారు తెలిపారు, పని ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటికీ రాకపోవడంతో అతను నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి చూడగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయినట్టు వారికి సమాచారం రావడంతో గత్యంతరం లేక స్థానిక పోలీసులను వారు ఆశ్రయించారు, అమాయకులైన గిరిజన లబ్ధిదారులను కాంట్రాక్టర్ మోసం చేయడంతో సొంతిల్లు నిర్మించుకుంటున్నామనే ఆశ నిరాశగానే మిగిలిపోతుందని, అప్పుచేసి నిర్మాణం చేపడితే మధ్యలోనే కాంట్రాక్టర్ మోసం చేయడంతో మా పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జార్ఖండ్ కు చెందిన అబ్దుల్ యూనస్ మిర్జాపల్లి తాండ ప్రజలనే కాకుండా మరికొంతమంది దగ్గర కూడా డబ్బులు తీసుకున్నట్టు సమాచారం, మోసం చేసి పోయిన జార్ఖండ్ చెందిన అబ్దుల్ యూనస్ను పట్టుకొని తమకు న్యాయం చేయాలంటూ లబ్ధిదారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సంతింటికల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం తేవడంతో ఎంతో సంతోషపడ్డామని, ఇల్లు లేక పూరి గుడిసెలో నివసిస్తున్న మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఎంతో సంతోషించామని మధ్యలోనే కాంట్రాక్టర్ ఇలా మోసం చేయడం చాలా బాధగా ఉందని వారు ఆపోయారు మోసం చేసిన కాంట్రాక్టర్ ను వెంటనే పట్టుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు.



# బెట్టింగ్ జరగకుండా చర్యలు తీసుకోండి

### జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు
### టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీలు



**మెదక్, (ప్రజా స్వరం) :**

మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు. మొదటగా స్టేషన్లో ఉన్న ప్రతి ఒక్క పోలీసు ఎలాంటి విధులను నిర్వర్తిస్తున్నారు, సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి గాంజాయి, గేమింగ్, బెట్టింగ్, గంబ్లింగ్ నిర్వహించకుండా పరిరక్షించాలని సూచించారు. పోలీసులకు గౌరవం వారి యొక్క యూనిఫామ్ దానిని సక్రమంగా ధరిస్తూ విధులను ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ సమయపాలనతో ఉండాలని సూచించారు. ప్రజలను పోలీసులు నిరంతరం కనిపిస్తూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, సాధ్యమైనంత వాటిని పరిష్కరిస్తూ ప్రజలను పోలీసుల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు పూర్తి అప్రమత్తలతో విధులను నిర్వర్తించి ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూడాలన్నారు. కష్టపడి పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందిచాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని సూచించారు. సిబ్బంది నిజాయితీతో విధుల నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వాసులకు సరైన న్యాయం సరైన సమయంలో అందజేసేలా కృషి చేయాలన్నారు. కేసుల నమోదు దర్యాప్తులో ఎలాంటి జాప్యం వహించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పట్టణాన్ని వివిధ భాగాలుగా విభజించి ఎస్ఐ అధికారుల పర్యవేక్షణతో కేటాయించి కేసులను కేసుల దర్యాప్తును కేటాయించి ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి ఉంటూ విధులను విభజించుకొని కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల పై, కేసుల దర్యాప్తుపై, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు, పట్టణంలో జరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రత్యేక కార్యచరణ పై, బీట్ సిస్టం, పెట్రోలింగ్, డయల్ 100, జరుగుతున్న నేరాల ను తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ డి. ప్రసన్న కుమార్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, సిబ్బంది ఉన్నారు.

# మోదీ, రఘునందన్ చిత్రపటాలకు పాలాభిషేకం





**గజ్వేల్ / వర్గల్ (ప్రజాస్వరం) :**
వర్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు కేంద్ర ప్రభుత్వం పీఎం ఎస్.హెచ్.ఆర్.ఐ పథకం ద్వారా రూ.40.50 లక్షలు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని బీజేపీ మండల శాఖ అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ రఘు నందన్ రావు ప్రత్యేక కృషితో నిధులు మంజూరు అవడం గొప్ప వరంగా భావిస్తున్నామని అందుకు సహకరించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అయన వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్ ఉపాధ్యక్షులు దిండి నాగరాజు,జంగం యాదగిరి,మాజీ ఉపాధ్యక్షులు జాలిగామ శంకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు టేకులపల్లి నరేందర్ రెడ్డి, శ్రీనాథ్, బూత్ అధ్యక్షులు మణికాంత్, నూక బద్రీనాథ్, బబ్బురి వెంకట్,నర్రా రవి,చిలివేరి శ్రీపతి, మన్నె రాజు, మాజీ భూత్ అధ్యక్షులు శ్రీకాంత్ నాయకులు శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా ఆరికట్టడంలో
# యువత పాత్ర ముఖ్యం

**మెదక్, (ప్రజా స్వరం) :**
మానవ అక్రమ రవాణా ఆరికట్టడంలో యువత పాత్ర చాలా ముఖ్యమని జిల్లా ఆదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మెదక్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం, విజన్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నిర్మూలించడమే లక్ష్యంగా అందరూ ముందుకెళ్లలన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న టెక్నాలజీ తో ఫేసు బుక్, వాట్సాప్ తదితరు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యేకించి




పిల్లలు, మహిళల అక్రమ రవాణా జరుగుతుందని, దీనిని ఆరికట్టంలో యువత, విద్యార్థులు ముందుండాలని సూచించారు. పిల్లలు, మహిళల అక్రమ రవాణా గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేసి చైతన్య పరచలన్నారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారిణి కరుణ శీల,విద్యాశాఖ కోఆర్డినేటర్ రాజు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, న్యాయవాది బాల నరసింహులు, ఎస్సై రాంచందర్ నాయక్, షీ టీమ్ కానిస్టేబుల్ విజయ్, కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, అధ్యాపకులు పాల్గొన్నారు.






# నాసా ప్రోగ్రాంలో తూప్రాన్ శ్రీచైతన్య స్కూల్ కు జాతీయ బహుమతి

**తూప్రాన్ , ప్రజాస్వరం :**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ జాతీయ స్థాయిలో మొదటి బహుమతి సాదించిందని ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. నాసా ఆద్వర్యంలో నిర్వహించిన " అరోరా" అనే ప్రాజెక్టులో బాగంగా తూప్రాన్ శ్రీ చైతన్య స్టూడెంట్స్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ స్టూడెంట్స్ ను అభినందించారు. ఇప్పటి నుంచే స్పేస్ పై అవగాహన పెంపొందించుకునెల శ్రీ చైతన్య యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. అనంతరం స్టూడెంట్స్ కు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం రమణారావు, శ్రీనివాస్ ,గోపాల్ , రవి, సోమేష్, అశోక్, ఐకాన్,సి బ్యాచ్, నాసా ఇంచార్జులు, ఉపాధ్యాయులు స్టూడెంట్స్ పాల్గొన్నారు.



# అటవీ ప్రాంతానికి ఢిల్లీ బృందం

**రామాయంపేట, (ప్రజా సర్వం) :**
మెదక్ జిల్లారామాయంపేట మండలం అక్కన్నపేట అడవి ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ టెక్నికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్ బృందం సభ్యురాలు పద్మ పరిశీలించారు. రెండు సంవత్సరాలుగా అడవి ప్రాంతంలో నాటిన మొక్కలు, చెక్ డాంల నిర్మాణం, సాసర్ ఫీట్ల నిర్మాణం, అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ కు తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలను .ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు, అభివృద్ధి పనులను జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో ఎకరా రూ.65కోట్లు!

**కూకట్‌పల్లి, ప్రజాస్వరం :**
కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు (కేపీహెచ్‌బీ) కాలనీలో ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గేటెడ్ కమ్యూనిటీల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.



# నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**మేడ్చల్, (ప్రజాస్వరం) :**
ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సేవలు కల్పించేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఇతరత్రా అంశాలపై తగు సూచనల కోసం గురువారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు మేడ్చల్ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం ఎ.సుధాకర్ తెలిపారు. ప్రయాణీకులు మ.12 గంటల నుండి ఒంటిగంట వరకు వరకు ఫోన్. 9959226152 నంబర్ కు ఫోన్ చేసి తగు సూచనలు చేయాలని కోరారు.



నిద్రపట్టట్లేదు. ఎవరిని అడిగినా ఇదే విషయం చెప్తారు. రోజంతా పని హడావుడిలో పడిపోయి రాత్రి కాస్తంత రెస్ట్ తీసుకునే టైమ్ లో బాడీకి విశ్రాంతి ఇవ్వకుండా మేల్కొనే ఉంటున్నారు. ఎందుకిలా అని అడిగితే..నిద్ర పట్టడం లేదు అంటారు. కానీ..నిద్ర పట్టడానికి ఏం చేయాలన్నది మాత్రం ఆలోచించరు. రాత్రంతా మేల్కొని ఉండడం అనేది ఓ వ్యసనంగా మారిపోయింది. ఫోన్ లో రీల్స్ చూడడం, వెబ్ సిరీస్ లు చూస్తూ కూర్చోవడం లాంటివి చేస్తున్నారు. ఒకటి రెండు రోజులు అంటే బాడీ మెటబాలిజం ఏదో విధంగా తరవాత సెట్ అవుతుంది. కానీ..రోజూ ఇలాగే చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుంది. అయితే..ఇప్పుడు వెలుగులోకి వచ్చిన ఓ స్టడీ అంత కన్నా ఆందోళన కలిగించే విషయం వెల్లడించింది. నిద్రలేమి వల్ల ఏకంగా 172 జబ్బులు వచ్చే ముప్పు ఉందని తేల్చి చెప్పింది. అంటే..ఎంతగా ఎఫెక్ట్ పడుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ అధ్యయనానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం.

# సరిగా నిద్రపోకపోతే 172 జబ్బుల ముప్పు

## ఇంకేం జరుగుతుందో తెలుసా?

### నిద్రలేమి

నిద్ర. ఇది ఎంత మోతాదులో ఉండాలో అంత మోతాదులోనే ఉండాలి. కాస్త ఎక్కువైనా కష్టమే. తక్కువైనా ఇబ్బందే. మరీ అతిగా నిద్ర పోవడం వల్ల గుండె జబ్బులతో పాటు డిప్రెషన్ కూడా వస్తుందని ఇప్పటికే చాలా మంది వైద్య నిపుణులు హెచ్చరించారు. కానీ..ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కొత్త అధ్యయనం మాత్రం మరి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది. సుమారు 90 వేల మందిపై ఈ స్టడీ చేశారు. అందరికీ ఫిట్ నెస్ ట్రాకర్స్ ఇచ్చారు. దాదాపు ఏడేళ్ల పాటు సాగింది ఈ అధ్యయనం. ఎవరెవరు ఎప్పుడు నిద్రపోతున్నారు. ఎంత సేపు పడుకుంటున్నారు. క్వాలిటీ స్లీప్ ఉంటోందా లేదా అని అన్న రకాలుగా రీసెర్చ్ చేశారు. హెల్త్ డేటా సైన్స్ అనే ఓ జర్నల్ లో ఈ అధ్యయనానికి సంబంధించిన పూర్తి వివరాలు పబ్లిష్ చేశారు. అసలు ఈ స్టడీలో ఏముంది. ఏయే వివరాలు వెల్లడించారో చూద్దాం.

### అధ్యయనంలో ఏముందంటే

ఇందాకే చెప్పినట్టుగా సుమారు 90 వేల మందిపై ఈ అధ్యయనం జరిపారు. రోజుకి 8 గంటలకు పైగా నిద్రపోతామని చెప్పిన వారు నిజానికి ఆరు గంటలు..అంత కన్నా తక్కువే నిద్రపోతున్నారు. స్లీప్ క్వాలిటీ ఆధారంగా చూస్తే వాళ్లు నిద్ర లేమితో ఇబ్బంది పడుతున్నారు. అయితే..ఈ అధ్యయనంలో అందరి స్లీపింగ్ ప్యాటర్న్ ని కూడా గమనించారు సైంటిస్ట్ లు. ఎన్ని గంటల పాటు గాఢ నిద్రలో ఉంటున్నారన్నది చెక్ చేశారు. అంతే కాదు. ఏ ప్యాటర్న్ ప్రకారం వాళ్లు నిద్రపోతున్నారు అన్నదీ గమనించారు. ఇదంతా తెలుసుకోవడం కోసం యాక్సెలెరోమీటర్స్ వినియోగించారు. వాళ్ల మణికట్టుకి ట్రాకర్స్ అమర్చారు. ఆ తరవాతే షాకింగ్ నిజాలు తెలిశాయి. ఎవరైతే కలత నిద్రలో ఉంటున్నారో, స్లీప్ క్వాలిటీ బాగుండడం లేదో వారికి దాదాపుగా 172 జబ్బులు వచ్చే ముప్పు ఉందని గుర్తించారు. అందులో దీర్ఘకాలిక రోగాలు కూడా ఉన్నాయి.



**ఏయే జబ్బులు వస్తాయంటే**

నిద్రలేమి కారణంగా 172 జబ్బులు వస్తాయని చెప్పుకున్నాం కదా..అందులో డయాబెటిస్ కూడా ఉంది. సరిగ్గా నిద్రపోని వారు మామూలు వాళ్లతో పోల్చి చూస్తే మూడు రెట్లు వేగంగా ముసలి వారు అయ్యే అవకాశముంది. స్లీప్ రిథమ్ లో తేడా వచ్చినప్పుడు వారిలో పార్కిన్సన్స్ వచ్చే ముప్పు దాదాపు 37 శాతం వరకూ ఉంటుందని గుర్తించింది ఈ అధ్యయనం. ఇక టైప్ 2 డయాబెటిస్ రిస్క్ 36 శాతం, కిడ్నీలు పాడయ్యే ముప్పు 22 శాతం వరకూ ఉంటుందని వెల్లడించింది. వీటితో పాటు దాదాపు 92 వ్యాధులు కేవలం నిద్రలేమితోనే లింక్ అయ్యి ఉన్నట్టు గుర్తించారు. మామూలుగా అయితే రోజూ కనీసం 7 నుంచి 9 గంటల పాటు నిద్ర పోవాని సూచిస్తుంటారు. అయితే.. రోజూ ఏ ప్యాటర్న్ లో నిద్రపోతున్నారు అనేది అంత కన్నా ముఖ్యం అని చెబుతోంది ఈ అధ్యయనం. అంటే.. రోజూ ఒకే టైమ్ లో పడుకుంటున్నారు, ఒకే టైమ్ కి నిద్ర లేస్తున్నారా అన్నది గమనించారు.

**మరి కొన్ని జబ్బులు**

నిద్ర సరిగ్గా పట్టకపోవడం, బలవంతంగా మేల్కొని ఉండడం లాంటివి చేయడం వల్ల స్లీప్ రిథమ్ పాడైపోతుంది. అయితే..ఈ స్టడీలో కొత్త విషయం తేలింది. అసలు నిద్రలేమితో సంబంధం లేని జబ్బులు కూడా ఇప్పుడు కేవలం స్లీప్ క్వాలిటీ తగ్గడం వల్లే వస్తున్నాయని గుర్తించారు సైంటిస్ట్ లు. టైప్ 2 డయాబెటిస్, సీఓపీడీ లాంటివి వీటిలో ముఖ్యంగా ఉన్నాయి. ఊపిరితిత్తులు, కిడ్నీలు పాడైపోయే ముప్పు ఉన్నట్టు గమనించారు. అంటే.. అవయవాలన్నీ సరైన విధంగా ఉండాలంటే.. కచ్చితంగా కంటి నిండా నిద్రపోవాలి. నిద్రలేమితో ఇబ్బంది పడుతున్న వారిలో తెల్ల రక్త కణాలు ఎక్కువ స్థాయిలో విడుదలవుతున్నట్టు గుర్తించారు. అంటే.. శరీరంలో ఏదో సమస్య ఉన్నట్టు లెక్క.

**ఏం చేయాలి**

నిద్ర సరిగ్గా పట్టకపోవడానికి ముఖ్య కారణం..కార్టిసాల్ హార్మోన్ ఎక్కువగా రిలీజ్ అవడం. ఇదే స్ట్రెస్ హార్మోన్. ఇది ఎక్కువగా విడుదలైనప్పుడు నిద్ర అసలు పట్టదు. అందుకే నిద్రపోయే ముందు తప్పనిసరిగా కార్టిసాల్ హార్మోన్ ని తగ్గించే ఆహారం తీసుకోవాలి. ముఖ్యందా కివీ పండ్లు తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల చాలా త్వరగా నిద్రపడుతుంది. అంతే కాదు. నిద్రపోవడానికి కనీసం గంట ముందు స్క్రీన్ టైమ్ తగ్గించాలి. ఇలా చేయడం వల్ల కళ్లపై స్ట్రెస్ తగ్గుతుంది. హాయిగా నిద్రపోవచ్చు.

# వానాకాలం కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ పనులు చేయాల్సిందే

వర్షాకాలంలో కంటి సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి సమయంలో ముందుగానే కొన్ని రెమెడీస్ తీసుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల వర్షం వేళ మీ కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి సమస్యలు కూడా దూరం అవుతాయని నిపుణులు అంటున్నారు. మరి వానాకాలంలో కళ్ళ ఆరోగ్యం కోసం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి.? ఈరోజు మనం వివరం తెలుసుకుందామా..

వర్షాకాలంలో సూక్ష్మక్రిములు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, చేతులు తరచుగా కడుక్కోవడం, కళ్ళు తుడుచుకోవడానికి శుభ్రమైన వస్త్రం ఉపయోగించడం ముఖ్యం. ఈ కాలంలో కంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. కళ్ళు దురదగా అనిపిస్తే లేదా ఎర్రగా మారితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

కంటి చుక్కల మందులు లేదా ఇతర కంటి సంబంధిత మందులను వాడే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం చాలా ముఖ్యం. కంటి అలంకరణ వస్తువులను ఇతరులతో పంచుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మీ కంటి అలంకరణ వస్తువులను ఎవరితోనూ పంచుకోవద్దు.

కళ్ళజోడు లేదా కాంటాక్ట్ లెన్స్‌లను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. లందంటే వర్షం కారణం వాటిపై సూక్ష్మక్రిములు చేరి కంటి ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. కుదిరితే కాంటాక్ట్ లెన్స్ పెట్టుకున్నప్పుడు చేతులకు గౌజులు వాడటం మంచిది.

కళ్లపై భారంగా ఉన్నట్లయితే ఓ గుడ్డను గోరువెచ్చని నీటిలో ముంచి కాళ్లపై మెల్లగా మసాజ్ చెయ్యండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు మూసుకుని ఉండేలా చూసుకోండి. దీనితో పాటు, మీరు కళ్లలో పొడిబారినట్లు అనిపిస్తే, వాటిని రిఫ్రెష్ చేయడానికి డాక్టర్ సలహా మేరకు కళ్లలో రోజ్ వాటర్ లేదా ఐ డ్రాప్స్ ఉపయోగించవచ్చు.

కంటికి సంబంధించిన ఏవైనా సమస్యలు వస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. లేదంటే ఇవి తీవ్రమై కంటి చూపుపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే సమస్యను ముందే గుర్తించి చికిత్స తీసుకొని జాగ్రత్త పడటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# కంగనా రనౌత్ పై పవన్ కల్యాణ్ కామెంట్స్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రీసెంట్‌గా 'హరి హర వీరమల్లు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక తన పొలిటికల్ విక్టరీ తర్వాత తొలిసారిగా, ఈ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడం విశేషం. 5 ఏళ్లుగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న వీరమల్ల ఎట్టకేలకు జూలై 24న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సినిమాను తనదైన శైలిలో ఇంటర్వ్యూ ఇస్తూ సినిమాను ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో బాలీవుడ్ హీరోయిన్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇందుకు ఆమె కూడా ఆసక్తికరంగా స్పందించడం విశేషం. ఆ వివరాల్లోకి వెళితే.. బాలీవుడ్ మీడియా ఓ ప్రత్యేక చిట్‌చాట్ సెషన్ ఏర్పాటు చేయగా, ఇందులో భాగంగా పవన్ కళ్యాణ్‌ను బాలీవుడ్ టాప్ హీరోయిన్స్.. అలియా భట్, కంగనా రనౌత్, కియారా అద్వానీ, కరీనా కపూర్ వంటి వారిలో ఎవరితో కలిసి పనిచేయాలనుకుంటారు అని అడిగారు. దీనికి స్పందించిన పవన్ కంగనా రనౌత్ పేరును ఎంచుకున్నారు. ఆమె 'ఎమర్జెన్సీ' సినిమాలో ఇందిరా గాంధీ పాత్రలో చేసిన నటనను ఎంతో పొగడుతూ.. 'ఆమెను చూస్తే స్ట్రాంగ్ యాక్టర్ అనిపించింది' అని ప్రశంసించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యాయి. దీని తర్వాత కంగనా రనౌత్ కూడా స్పందించడం విశేషం. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పవన్ కళ్యాణ్ ఫొటోలు, ఇంటర్వ్యూక్లిప్‌ను షేర్ చేస్తూ, ఫ్రెండ్లీ కిస్, థ్యాంక్యూ ఎమోజీలతో రిప్లై




# అలా చేస్తే తప్పేంటి?



అందంగా కనిపించాలని ఎవరికి మాత్రం ఉండదు చెప్పండి. అందులోను హీరోయిన్ ల గురించి చెప్పాల్సిన పని లేదు.. తెరపై బ్యూటీఫుల్‌గా కనిపించడం కోసం జిమ్ అని వర్కౌట్ అని డైటింగ్ అని నానా తంటాలు పడతారు. మరి కొంత మంది అయితే సర్జరీలు కూడా చేయించుకుంటారు. అలాంటి హీరోలు హీరోయిన్‌లు చాలా మంది ఉన్నారు. అయితే తాజాగా బాలీవుడ్ నటి కాజోల్ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె నటించిన తాజా సినిమా 'సర్ జమీన్' ఇటీవల ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో విడుదలైంది. ప్రమోషన్ సందర్భంలో మీడియాతో మాట్లాడుతూ, అందం పట్ల తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారు. "ఈ రోజుల్లో అందంగా కనిపించాలనుకోవడం మామూలే. అందుకోసం కాస్మొటిక్ సర్జరీలు చేసుకోవడంలో తప్పేమీ లేదు. కానీ దీనికోసం మహిళలనే బ్లేమ్ చేయడం సరైనది కాదు. సినీ పరిశ్రమలో చాలా మంది పురుషులు కూడా ఇవే చేస్తున్నారంటూ నిజాన్ని ఒప్పుకోవాలి, అని అన్నారు కాజోల్. ఆమె అభిప్రాయం ప్రకారం, కెమెరా ముందు ఉండే వారు తమను బాగా ప్రెజెంట్ చేసుకోవడం అవసరమే. అందం కోసం ప్రయత్నించడం తప్పుకాదు. అలాంటి వారిని విమర్శించకుండా అర్థంతో చూడాలన్నది ఆమె సందేశం. అలాగే వయసు గురించి మాట్లాడిన కాజోల్, "సోషల్ మీడియాలో నా వయసు ఎందుకంత సమస్యగా మారిందో అర్థం కావడం లేదు. నా దృష్టిలో వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ఇంకా జీవించాల్సిన ఎన్నో అద్భుతమైన సంవత్సరాలు నా ముందున్నాయి," అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి, ముఖ్యంగా ఆమె స్పష్టత, ధైర్యానికి నెటిజన్ల నుంచి ప్రశంసలు వచ్చాయి.

# ఆ హీరోయిన్‌ని క్షమాపణలు అడిగిన నాగార్జున..



నార్మల్‌గా మూవీస్‌లో.. ఓ సీన్ బాగా రావడం కోసం, కొంత మంది హీరోలు కానీ హీరోయిన్‌లు కానీ ఎంతైనా కష్ట పడతారు. అందులో చెంపదెబ్బ విషయంలో నిజంగా కొట్టిన సందర్భాలు కూడా ఉంటాయి. ఇందులో భాగంగా తాజాగా అలనాటి నటి కూడా తన అనుభవాన్ని తన అభిమానులతో షేర్ చేసుకుంది. 1998లో విడుదలైన 'చంద్రలేఖ' సినిమా అంతా చూసే ఉంటారు. ఇందులో నాగార్జున, రమ్యకృష్ణ, ఇషా కొప్పికర్ కీలక పాత్రల్లో నటించారు. కృష్ణవంశీ దర్శకత్వం వహించిన ఈ మ్యూజికల్ హిట్ చిత్రంలో జరిగిన, ఓ ఆసక్తికరమైన సంఘటనను నటి ఇషా కొప్పికర్ తాజాగా గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాలో ఒక సీరియస్ సన్నివేశంలో నాగార్జున ఆమెను చెంప దెబ్బ కొట్టే సీన్ ఉండేదట ఈ సీన్ గురించి మాట్లాడుతూ..'అది నా రెండో సినిమా కావడంతో, సీన్ న్యాచురల్‌గా రావాలంటే నిజంగా కొట్టమని చెప్పాను. మొదట నాగార్జున సాఫ్ట్‌గా కొట్టగా సీన్‌లో ఇంపాక్ట్ రాలేదట. దీంతో 14-15 సార్లు రీటేక్‌లు తీసుకోవాల్సి వచ్చి, చివరికి నా ముఖం కందిపోయింది. సన్నివేశం పూర్తయ్యాక నాగార్జున ఎంతో బాధపడి, వెంటనే క్షమాపణలు చెప్పారు. సన్నివేశం డిమాండ్ చేస్తే ఇలాంటివి సహజమే అని సమర్థించుకున్నారు. ఈ ఘటనలో నాగార్జున ప్రొఫెషనలిజం, బాధ్యత కలిగిన వ్యక్తిగా ఎలా వ్యవహరించారో స్పష్టమవుతోంది' అంటూ చెప్పకొచ్చింది. ఇక ఇషా కొప్పికర్ 1997లో 'వరప్రసాద్' సినిమాలో అతిథి పాత్రతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. రెండో సినిమాగా 'చంద్రలేఖ' లో నటించి, ఆ తర్వాత పలు భాషల్లో 50కి పైగా సినిమాలు, వెబ్‌సిరీస్‌ల్లో నటించారు. తెలుగులో చివరిసారి 2017లో 'కేశవ' చిత్రంలో కనిపించారు.



# బలంగా ఉండటమంటే అదే

నిత్యం యవ్వనంగా మెరిసిపోయే మన సినీతారలు అందం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారు. ఈ విషయంలో ముందు వరుసలో ఉంటుంది కథానాయిక సమంత. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా... ఫిట్‌నెస్‌కు ఎక్కువ ప్రాధాన్యమిస్తుంటుంది. గతంలో జిమ్‌లో 100 కిలోల బరువున్న బార్బెల్‌ను సులువుగా ఎత్తి అభిమానుల్ని ఆశ్చర్యపరిచిన సామ్.. తాజాగా డెడ్‌హ్యాంగ్ ఛాలెంజ్‌ను తీసుకుంది. 90 సెకన్ల పాటు ఈ వ్యాయామం చేసింది. తాజాగా ఓ ట్రైనర్ సమంత స్వీకరించిన ఈ ఛాలెంజ్ గురించి వివరిస్తూ దానికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. "మీరు ఎలా కనిపిస్తున్నారు అనేది విషయం కాదు. మీ వారసత్వం ఏమిటనేది కూడా ముఖ్యం కాదు. సెల్ఫీలు పంచుకోవడం కూడా ప్రాధాన్యం కాదు.. ఎవరూ చూడనప్పుడు మీరు ఎంత బలంగా ఉన్నారనేదే ముఖ్యం" అని

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999